
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం 27 ఆగష్టు 2025 | పేజీలు : 8
Follow :

పట్టించుకోని సంబంధిత అధికారులు..

## జోరుగా సాగుతున్న అక్రమ మట్టి రవాణా



వార్త 3లో

## గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

- ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి
- ప్రజలందరికి వినాయకచవితి శుభాకాంక్షలు
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఐక్యతతో పాటు భక్తి శ్రద్దలతో ప్రశాంత వాతా వరణంలో నవరాత్రి వేడుకలను జరుపు కోవాలని కోరుకుంటూ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజలందరికి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి విఘ్నాలు కలుగకుండా తెలంగాణ సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఏకదంతుడి దీవెనలతో ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

### రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి రాజశేఖర్ రాజ్

**మిర్యాలగూడ, ఆగస్టు 26( జనం సాక్షి)** వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ను మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు తనిఖీ చేశారు. డిఎస్పికి ఎస్సై లక్ష్మయ్య పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,సిబ్బంది పరేడ్, కిట్ బాక్స్, సిబ్బంది యొక్క స్మాల్ సర్వీస్ బుక్, స్టేషన్ రికార్డులు మరియు కేస్ ఫైళ్లను తనిఖీ చేసి విలువైన సూచనలు ఇచ్చారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడు తూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకో వాలని చెప్పి తెలిపారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. సీసీ కెమెరాలు అవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. మద్యం సేవించి రోడ్లపైకి రాకూడదని, ఎటువంటి మత్తు పదార్థాలను వినియోగించరాదని సూచించారు. ఎవరైనా పోలీసుల సూచనలను బ్రేక్ చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే మిగతా 9లో



## విద్యుదాఘాతంతో గిరిజన రైతు మృతి



**చర్ల (జనంసాక్షి):** చర్ల మండలంలోని మారుమూల కొన్న పల్లిలో గిరిజన రైతు సోయం వీరస్వామి తన పొలంలో మోటారు వేయడానికి వెళ్లి సోమవారం సాయంత్రం విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. ఈ సమయంలో సోమయ్య ను రక్షించే ప్రయత్నం చేయబోయిన మరో వ్యక్తికి సైతం విద్యుదా ఘాతానికి గురయ్యాడు. వీరస్వామి మృతదేహాన్ని మంగళవారం చర్లకు తీసుకువచ్చి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రాజవర్మా తెలిపారు.



నేడు వినాయక చవితి సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రజలు, వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు వినాయక విగ్రహాలను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు.చిన్న విగ్రహాల నుంచి భారీ సైజ్ వరకు అందుబాటులో ఉన్న వివిధ రకాల విగ్రహాల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. సూర్యాపేట జనంసాక్షి

## వినాయకుడిని భక్తి శ్రద్ధలతో పూజించాలి

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** నేడు వినాయక చవితి పవిత్ర పర్వదినం సందర్భంగా ప్రతి ఇంటికి, ప్రతి కుటుంబానికి శాంతి, ఆనందం, ఐకమత్యం, శ్రేయస్సు కలగాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర రావు ఒక ప్రకటనలో అన్నారు.సూర్యాపేట నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపారు.మన ఉత్సవాలు సమాజానికి ఆదర్శంగా నిలిచి, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చేలా నిర్వహించేం దుకు ప్రజలంతా సంసిద్ధులై ఉండాలని అన్నారు.

## ఖమ్మం వరంగల్ హైవే పై లారీ బొలెరో ఢీ



**పాలేరు ఆగస్టు (26) జనంసాక్షి:**
ఖమ్మం వరంగల్ హైవే మీద.తీర్మలాయ పాలెం మండలం మాదిరిపురం గ్రామం వద్ద ఖమ్మం నుండి వరంగల్ వైపు లారీ కంటైనర్ ఖమ్మం వైపు వెళ్తున్న బొలెరో టిts 25T 6551నెంబర్ గల వాహనం ఎదురు. ఎదురు గా డీకొట్టగా రోడ్డు పక్కగా వెళ్లి ఆగిపోయింది బొలెరో ముందు బాగం డామేజ్ అయింది బోలోరోలో టూ వీలర్ కొత్త టైర్లు లోడ్ తీసు కుని వెళ్తోంది లారీ డ్రైవర్ ఉప్పతల. నాగేశ్వర రావు స్వల్ప గాయపడ్డాడు అతను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.రుద్రంపూర్.నివాసి. అతనిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన పూడూ రహదారిపై ట్రాఫిక్ లేకపోవడం వలన నష్టం ఎక్కువ జరగలేదు. సమాచారం అందుకున్న తీర్మలాయ పాలెం పోలీసులు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు.. ప్రసాద్ వీరస్వామి ట్రాఫిక్ కంట్రోల్ చేసి వాహనాలను పక్కకు. జరిపి క్లియర్ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సారపాక గ్యాస్ ఏజెన్సీ గోడౌన్లో చోరీ

### రూ.1.2లక్షల విలువైన 33 గ్యాస్ సిలిండర్లు చోరీ

**బూర్గంపహాడ్ ఆగస్టు 26 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలోని శ్రీసాయి గ్యాస్ ఏజెన్సీస్ గోడౌన్ లో చోరీ జర్గా 33 సిలిండర్లు దొంగలు ఎత్తుకెళ్లిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... 24వ తేదీ సాయంత్రం సారపాక శ్రీ సాయి గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ తాళం పగలగొట్టి గుర్తుతెలియని దుండగులు గ్యాస్ సిలిండర్లు ఎత్తుకెళ్లారు. 25 తారీఖున ఉదయం గోడౌన్ కు వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉండటంతో మేనేజర్ కు అనుమానం రావడంతో స్టాక్ను పరిశీలించగా గ్యాస్ తో నిండి ఉన్న 33 గ్యాస్ సిలిండర్లు ఎత్తుకెళ్లారని గమనించి గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ గణేష్ యజమాని యశ్వంత్ కు తెలిపారు. సోమవారం రాత్రి చోరీ ఘటనకు సంబంధించి మేనేజర్ గణేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన ఒక్కో గ్యాస్ సిలిండర్ విలువ రూ.3092 ఉండగా మొత్తం విలువ రూ.1.2లక్షలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఎస్సై మేడా ప్రసాద్ కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మంగళవారం గ్యాస్ గోడౌన్ వద్ద సంఘటనా స్థలాన్ని పరిశీలించి సీసీ ఫుటేజ్ పరిశీలనతో పాటు ఇతర ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

## జోరుగా సాగుతున్న అక్రమ మట్టి రవాణా

### పట్టించుకోని సంబంధిత అధికారులు..



**దమ్మపేట ఆగస్టు 26 (జనంసాక్షి):**
దమ్మపేట మండల కేంద్రంలోని అడ్డు అదుపు లేకుండా సాగుతున్న అక్రమ మట్టి రవాణా,అక్రమార్కుల కన్ను పడితే మట్టి మాయం, అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు,అనుమతులు ఉన్నాయంటూ అక్రమ బుకాయింపులు,అర్ధరాత్రి మొదలుకుని తెల్లవారుజాము వరకు పగలు రాత్రి అనే తేడా లేకుండా భారీగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ కోట్లు గడిస్తున్నారు.ఈ మట్టి మాఫియా వలన సామాన్యులకు పెను భారంగా మారింది.ఒక్కో ట్రాక్టర్ మట్టికి సుమారుగా 600 నుంచి 1000 రూపాయల వరకు వసూలు చేస్తూ వీళ్ళ అక్రమ సంపాదనను మొత్తం పేదవాళ్లపై రుద్దుతూ అధిక ధరలు వసూలు చేస్తూ వాళ్ళ కష్టాన్ని వీళ్ళు కోట్లుగా గడించుకుంటున్నారు.ఈ తతంగం అంతా అధికార పార్టీకి చెందిన కొందరి చోటా మోటా నాయకుల కనుసన్నాల్లోనే ఇదంతా జరుగుతుందని మండల ప్రజలు వాపోతున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మట్టి తీయాలంటే ప్రభుత్వానికి రుసుము చెల్లించాల్సి ఉంటుంది.గృహ అవసరాల నిమిత్తం మట్టిని తీసుకునేవారు తాసిల్దార్ కు డిడి తీయవలసి ఉంటుంది కానీ కొందరు ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు.ప్రభుత్వానికి రుసుము చెల్లించిన కేవలం పని దినములలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే మట్టి తరలించాల్సి ఉంటుంది.ఈ నిబంధనలు పట్టించుకోకుండా మట్టి మాఫియా అర్ధరాత్రి అక్రమంగా మట్టి తరలిస్తున్నారు.వీరికి తోడు ఇందిరమ్మ ఇళ్ల పేరుట గత కొన్ని నెలల నుంచి అక్రమంగా మట్టి దందా జోరుగా సాగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు మండలంలో గట్టిగా వెల్లువెత్తుతున్నాయి.సెలవు రోజుల్లో అధికారులు లేని సమయాల్లో మట్టి మాఫియా చెలరేగిపోతుంది.పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.గత కొన్ని రోజుల నుంచి మట్టి మాఫియా జోరుగా సాగుతున్నప్పటికీ ఏ అధికారి కూడా చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై, అక్రమదారుల్లో మట్టి తవ్వకాలను చేపట్టి కోట్లు కొల్లగొట్టుకునే వారిపై కఠిన చర్యలు తీసుకొని వారి వాహనాలను సీజ్ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఎవరు ప్రశ్నించిన అడ్డుకున్న ఆగేదే లేనట్లుగా యదేచ్ఛగా పెద్ద ఎత్తున జరుగుతున్న అక్రమ మట్టి రవాణా.ఇంత తతంగం జరుగుతున్న క్షేత్రస్థాయిలోనే ఉద్యోగులు అటువైపు కన్నెత్తైనా చూడటం లేదు.చూసేవారికి కేవలం మట్టి మాత్రమే కనిపిస్తుంది అది దొంగలించే వారికి కోట్ల రూపాయల ఆదాయం తెచ్చిపెడుతుంది. ఇంత తతంగం నడుస్తున్న ఈ మట్టి అక్రమ రవాణా పై ఏ శాఖకు అడ్డుకట్ట వేసే అధికారం ఉందని సందేహం కలుగుతుంది.ఇకనైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని మట్టి మాఫియాను అరికట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## బాజుమల్లాయిగూడెం జీపీని తనిఖీ చేసిన ఏపీవో



**కారేపల్లి, ఆగస్టు 26(జనంసాక్షి) :**
కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. పంచాయతీలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని కార్యదర్శి అనిల్కుమార్ ఆదేశించారు. బ్లీచింగ్ పౌడర్, సున్నం, ఆయిల్ బాల్స్, టిమోపాస్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి డ్రైడేను పాటించేలా చూడాలన్నారు. నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వేసి దోమలు వ్యాప్తి జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## తురక కాశ సమస్యలను అసెంబ్లీ లో ప్రస్తావిస్తా

○ కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే ○వినతి పత్రం అందజేసిన తురక కాశ నాయకులు



**సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 26 ( జనంసాక్షి):** తురక కాశ రాష్ట్ర అధ్యక్షులు బడేసాబ్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా తురక కాశలు ఎదురుకుంటున్నాటు వంటి సమస్యలను గురించి వివరించారు. తురక కాశలకు సరైన గుర్తింపు లేకపోవడం వల ఇండ్లు, ఉపాధి, విద్య సరిగ్గా లేకపోవడం వలన అతి పేదరికాన్ని గడుపుతున్నారని క్లుప్తంగా వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. తమ సమస్యల పరిష్కారానికై అసెంబ్లీలో తురుక కాశల గళం వినిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. తురక కాశ సమస్యలను అసెంబ్లీ లో ప్రస్తావిస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బడే సాబ్, భువనగిరి జిల్లా అధ్యక్షులు కరీం, జిల్లా నాయకులు మొహమ్మద్ మజ్హర్, షేక్ మౌలానా, మొహమ్మద్ యాకుబ్, సయ్యద్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

## ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మట్టి వినాయకుల తయారీ




**దేవరకొండ, ఆగస్టు 26 (జనంసాక్షి):** పర్యావరణానికి హానికరం కానీ మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించాలని దేవరకొండ ఎం కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి అన్నారు. బుధవారం ఈకో క్లబ్,వృక్ష శాస్త్ర ఆధ్వర్యంలో విద్యార్థుల్లో బంకమట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసి, వినాయక పత్రి 21 పత్రాలతో పూజ సమర్పించారు. విద్యార్థులు సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించే దుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కథ వచ్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈకో కోఆర్డినేటర్ డాక్టర్ కే పార్థు, వృక్షశాస్త్ర అధ్యాపకులు డి కమల, నర్మదా డాక్టర్ కె రేణుక, అకాడమిక్ కోఆర్డినేటర్ సి లింగమయ్య, ఎస్.కెఆరిఫా కళాశాల సిబ్బంది విద్యార్థుల విద్యార్థులుపాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి..

## ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేత..



**చింతపల్లి, ఆగస్టు 26 (జనంసాక్షి)**
గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు.. చింతపల్లి మండలంలోని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో మంచినీటి సమస్యలు,విద్యుత్ సమస్యలు, అలాగే గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యలు, రోడ్డు సమస్యలు, గ్రామాలలో కోతులు మరియు కుక్కలు కూడా ఎక్కువవుతున్నాయి వాటి వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు స్థానికంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని బిజేపీ మండల శాఖ తరుపున డిమాండ్ చేస్తున్నాము, ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు.సమస్యలు పరిష్కారం చేయని యెడల మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు కూడా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,జిల్లా కార్యదర్శి ఎగిరిశెట్టి అనిత, సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ, ఎర్ర వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్, మోర వెంకటరమణ, నాళ్ల శివకుమార్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, నల్ల సైదులు, బొడ్డు మహేష్,కొడిదల శ్రీనివాస్, గజ్జ అభినవ్, పున్న భీమేష్, ఈశ్వర్ ,తదితరులు పాల్గొన్నారు..

# కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు



కోదాడ, ఆగస్టు 26 (జనంసాక్షి):
హైదరాబాద్ కూకట్ పల్లి కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న తన్నీరు శ్రీకాంత్ పై జరిగిన దాడిని ఖండిస్తూ, న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం న కోదాడ కోర్టులో నాయవాదులు తమ విధులు బహిష్కరించి,నిరసన తెలిపారు. అనంతరం ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ కూకట్ పల్లి కోర్టులో పనిచేస్తున్న న్యాయవాది ఒక సివిల్ దావాలో గెలిచి ఈపి వేసి ఇల్లు ఖాళీ చేయించడానికి,కోర్టు ఆర్డర్ ను అమలు చేయడానికి వెళ్తే అక్కడ ఉన్న జూనియర్ డాక్టర్స్ వారి మనుషులు,రౌడీలను వేసుకొని కోర్టు బెలిఫ్ డి హెచ్ ఆర్ మరియు న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పైన అందరిపైన దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఈ చర్య న్యాయ వాదు లకు, న్యాయవ్యవస్థ కు మచ్చ అన్నారు. శ్రీకాంత్ పై దాడికి పాల్పడిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి దాడులను అరికట్టేం దుకు ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తీసుకుని రావాల్సిన అవసరం ఉందని,వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్లి ను తేవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, న్యాయవాదులరక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, గచ్చిబౌలి లో కోర్టు ఆదేశాలను అమలు జరపడానికి వెళ్ళిన కూకట్ పల్లి కోర్టు న్యాయవాది టి. శ్రీకాంత్ పై జరిగిన దాడికి నిరసనగా ఈ రోజు కోదాడ కోర్టులో న్యాయవాదులు తమ విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్నామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు యడ్లపల్లి వెంకటేశ్వరావు,కోడూరు వెంకటేశ్వరరావు,బండారు రమేష్ బాబు, కరీం,హుస్సేన్, చలం,నవీన్,కానుగు మురళి, సీనియర్ న్యాయవాదులు వై.సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, రంజాన్ సిహెచ్ పాషా, రంగారావు,శరత్ బాబు,ఈదుల కృష్ణయ్య,గట్ల నర్సింహారావు, శాస్త్రీ, సిహెచ్ రామిరెడ్డి,యశ్వంత్ రామారావు, బెల్లంకొండ గోవర్ధన్, హేమలత, శ్రీధర్,పాషా,బాలయ్య,రియాజ్,తాటి మురళి వెంకటేశ్వర్లు,శరత్,మల్లిఖార్జున్, భీమయ్య, సంధ్య,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**చింతపల్లి, ఆగస్టు 26 (జనంసాక్షి)**
మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు అన్నారు..చింతపల్లి మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్దఆర్యవైశ్య సంఘం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పట్టణ వాసులకు ఎస్సై ముత్యాల రామ్మూర్తి, ఆర్యవైశ్య నాయకులు పంపిణీచేశారు.ఆయన మాట్లాడుతూ రసాయనిక విగ్రహాలువాడితే పర్యావరణానికి ముప్పు వాటిల్లు తుందని పేర్కొన్నారు.మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ మీరు చేసే ప్రతి కార్యం ఆ వినాయకుడి ఆశీస్సులతో విజయం చేకూరాలని, వినాయక చవితి పండుగ రోజున మీరందరూ ఆనందంగా గడపాలని మనసారా కోరుకుంటూ మండల వాసులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో చెట్లపల్లి హరి ప్రసాద్, సముద్రాల నగేష్ ,దాచేపల్లి మధు, జెల్లా యాదగిరి ,కొమిరిశెట్టీ వినోద్ ,కొర్వి యాదగిరి ,కొర్వి కోటేష్, సరాబు వెంకటయ్య ,తేరటుపల్లి గురునాథం, బచ్చు సురేష్ , వంగాల రమేశ్ ,వీరమల్ల యాదయ్య ,ఆగీరు రవి ,ఆగీరు నరేందర్, వి.కే.శ్రీనివాస్, ఉప్పలమోహన్ ,జూలూరు శంకర్ ,ఆలంపల్లి పాండురంగయ్య ,తేరటుపల్లి కిషోర్, కుంచకూరి రాము ,తేరటుపల్లి రాములు, బొలుసాని సత్యనారాయణ ,నాళ్ల శివ, నీలా కోటేష్ ,మంచుకొండ జంగయ్య ,తేరటుపల్లి బాబు ,ఆగుతోట జంగయ్య ,వందనపు ప్రవీణ్, పొట్టు ముత్తు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ

### చేసిన అదనపు కలెక్టర్ భాస్కరరావు

భువనగిరి, ఆగష్టు 26(జనం సాక్షి )
వినాయక చవితిని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ మట్టి వినాయకుని మాత్రమే పూజించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించు నిమిత్తం మట్టి వినాయక ప్రతిమలను భువనగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో గౌరవ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఏ. భాస్కర్ రావు చేతుల మీదుగా వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకై కంకణబద్ధులు కావాలని అందరు కూడా మట్టి విగ్రహాలు స్థాపించి, వాటినే పూజించాలని పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ అవైస్ చిస్తీ , మున్సిపల్ కమిషనర్ జి. రామలింగం , అధికారులు, నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## మట్టి గణపతి లను వాడుదాం పర్యావరణాన్ని కాపాడుదాం..

**కనగల్, ఆగస్టు 26 (జనంసాక్షి)**
మట్టి గణపతులను వాడుదాం, పర్యావరణానికి కాపాడుదామని డిప్యూటీ తాసిల్దార్ ఎన్ పార్వతమ్మ అన్నారు. యూనివర్సల్ లెర్నర్ రిసోర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో మట్టి గణపతులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ పార్వతమ్మ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా మట్టి గణపతిని పూజించాలని కోరారు. మనం ఏ శుభకార్యాలు చేయాలన్న మొదటగా గణపతి పూజ తోటే ప్రారంభిస్తామని గణపయ్య మహిమగల దేవుడన్నారు. రంగురంగుల వినాయకుల ఏర్పాటు తర్వాతవాటిని నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా కాలుష్యం ఏర్పడి మానవ మనుగడకే పెను ప్రమాదం వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. మన పూర్వీకులు గ్రామానికి ఒక మట్టి విగ్రహాన్ని తయారుచేసి పూజలు చేసే వారిని గుర్తు చేశారు. రంగురంగుల వినాయకులకు స్వస్తి పలికి, మట్టి వినాయకులను స్వాగతిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కే రాజీవ్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ బెల్లి జనార్దన్ యాదవ్, ఆర్ ఐ సునీత, ఉదావత్ లచ్చి రామ్ నాయక్, ఫౌండేషన్ సభ్యులు నాగమణి, వాణి, మనీషా, గ్రామీణ వైద్యురాలు కంబాల శివ లీల, వెంకటేశ్వర విద్యా మందిర్ కరస్పాండెంట్ బల్గూరి వెంకటేశ్వర్లు, బచ్చనగోని కిరణ్, శిరసాల మంజుల కిషన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



## మట్టి వినాయకులను పూజించండి..

### పర్యావరణాన్ని కాపాడండి..

### పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

దేవరకొండ, ఆగష్టు 26(జనం సాక్షి)
పర్యావరణాన్ని పరిరక్షించేందుకు, మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాల వలన, నీళ్లు కలుషితమై ఎన్నో జీవరాసుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.అందుకే ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన విగ్రహాలనే పూజించాలని కోరారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను మాత్రమే ప్రతిష్టించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, మున్సిపల్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయం

**మధిర, ఆగస్టు 26 జనంసాక్షి:**
మధిర సేవా సమితి ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాల నుండి మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మధిర పట్టణంలోని విగ్నేశ్వర దేవాలయం వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమంనిర్వహించారు.మధిర పట్టణానికి చెందిన భవిష్య ఏజెన్సీ మండ రామకృష్ణ ,వందనపు శ్రీనివాసరావు, దాచేపల్లి రాము, చెడే రామ కోటేశ్వరరావు, సామినేని రామనాథం, మువ్వా రామకృష్ణ ల ఆర్థిక సహకారం తో మట్టి వినాయక విగ్రహములకు భక్తులకు అందిం చారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షు లు మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లా డుతూ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో గత 6 సంవత్సరాల నుండి పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం అభినంద నీయం అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మాట్లాడుతూ రంగురంగుల విగ్ర హాలు వద్దు మట్టి విగ్రహాలే ముద్దు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లాంటి రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి కాలుష్యం పెరిగి ,జీవ జాలానికి ప్రమాదం ఏర్పడటంతో పాటు రసాయనిక రంగు వాడకం ఆరోగ్య పరంగా కూడా ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. మధిర సేవాసమితి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేయడం అభినంద నీయం అన్నారు.ఈ కార్యక్రమంలో పల్ల పోతు ప్రసాదరావు, మువ్వా రామకృష్ణ, లింగంపల్లి అప్పారావు, యర్రా లక్ష్మణరావు, వందనపు శ్రీనివాసరావు, కుంచం కృష్ణారావు, షేక్ జహంగీర్, దాచేపల్లి రాము, చెడే రామ కోటేశ్వరరావు, చల్లా సత్యనారాయణ, బాణాల శంకరాచారి, కొత్తూరు నరసింహారావు, బత్తుల శ్రీనివాసరావు, చలువాది వరుణ్, వేముల నవీన్ కుమార్, వనపర్తి కళావతి తదితరులు పాల్గొన్నారు.










## నానో యూరియా, నానో డీఏపీ పై అవగాహన

టేకులపల్లి, ఆగస్టు 26 (జనంసాక్షి):
పంటలపై నానో యూరియా, నానో డీఏపీ పిచికారి చేసుకోవడంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఉంటాయని రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలో ఓ ప్రైవేటు ఎరువుల షాపు వద్ద గుమి కూడిన రైతులందరికీ ప్రత్యేకంగా వారందరికీ నానో యూరియా, నానో డిఏపి వాడకం గురించి జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు, ఆత్మ డి పి డి సరిత అవగాహన కల్పించారు. నానో యూరియా ఎకరానికి 500 ఎం.ఎల్ పిచికారి చేయడం వలన ఒక బస్తా యూరియా వాడకం తగ్గించుకోవచ్చునని రైతులకు తెలిపారు. పంటలపై రైతులు నానో యూరియాను డ్రోన్స్ ద్వారా పిచికారి చేయాలని ఆధునిక సులువమైన పద్ధతులను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో ప్రైవేటు ఎరువుల షాపులో వ్యవసాయ అధికారుల సమక్షంలో ఒక యూరియా బస్తా ధర రూ.266.50. రైతులకు అమ్మకాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ సంచాలకులు జి.లాల్ చాంద్, మండల వ్యవసాయ అధికారిని నీరుడు అన్నపూర్ణ,ఏఈఓ శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

### ఈ నెల 30న రాష్ట్రీయ ముస్లిం మోర్చా

## 3వ రాష్ట్ర మహాసభ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
రాష్ట్రీయ ముస్లిం మోర్చా మూడవ రాష్ట్ర మహాసభ ఈ నెల 30న జిల్లా కేంద్రంలోని స్టార్ బ్లాంకెట్ హాల్ లో జరుగనుందని మహాసభ కన్వీనర్ జనాబ్ ముఫ్తీ అస్రార్ నోమానీ సాహెబ్ మంగళవారం



తెలిపారు.రాష్ట్రీయ ముస్లిం మోర్చా, ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీస్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, భారత్ ముక్తి మోర్చా సహకారంతో ఈ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ మహాసభకు దేశవ్యాప్తంగా ఉన్న మత, సామాజిక, రాజకీయ రంగాల ప్రముఖులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.జాతీయ స్థాయి అతిథులుగా జాతీయ అధ్యక్షుడు వామన్ మేష్ రామ్, రాష్ట్రీయ ముస్లిం మోర్చా జాతీయ అధ్యక్షుడు మక్సూద్ అహ్మద్, రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మతపెద్దలతో పాటు మౌలానా షా జమాల్ ఉర్ రహ్మాన్, మౌలానా నౌషాద్ అఖర్, డా.మౌలానా అహ్మద్ నూర్ ఐని, ముఫ్తీ సయ్యద్ సిద్దిక్ మొహియుద్దీన్, అబ్బుల్ ఖాదిర్, మౌలానా అబ్దుల్ ఖాది, మౌలానా ముజాఫ్ఫర్ అత్తర్, ముఫ్తే ఇమ్రాన్, మౌలానా ఫారూక్ రషాది, మౌలానా అబ్దుల్ నాఫే ఇస్మాయిల్, జనాబ్ ముస్తఫా, జహీర్ హుస్సైనీ తదితరులు ప్రసంగించనున్నారని వివరించారు. లంబాడీ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు దాస్ రామ్ నాయక్, బామ్సెఫ్ తెలంగాణ అధ్యక్షుడు నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధార్థ గౌతమ్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హసేన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపెల్లి సైదులు, గిరిజన సంఘం నాయకులు మాలోతు బాలు నాయక్ తదితరులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ మహాసభ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.

# యూరియా సరఫరా పై రైతుల పక్షాన నిరసన

### నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



**హాలియా ఆగస్టు 26 జనంసాక్షి :**
రైతులకు యుద్ధ ప్రాతిపదికన యూరియా అందజేయాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు మంగళవారం నాడు కొత్తపెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం వద్ద మంగళవారం రైతుల పక్షాన నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.కేంద్రం యూరియా సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా నిల్వలు లేవని చేతులెత్తేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని దద్దమ్మ పాలన చేస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తూ గద్దెనెక్కి కూర్చుందని, రైతులు లైన్లలో నిలబడి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు అంటేనే ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెస్తామన్నట్లే తెచ్చి చూపిస్తుందనియూరియా కోసం లైన్లలో చెప్పులు పెట్టే దుర్మార్గపు పాలన తెచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు.రాష్ట్రంలో మంత్రులు ఒక్కొక్కరు ఒక్కోలా మాట్లాడుతున్నారనిఒక మంత్రి యూరియా కొరత లేదని చెబుతుంటే మరో మంత్రి నిల్వలు లేవనిఒప్పుకుంటున్నారని, ఈ గందరగోళం వల్ల రైతులు రోడ్లపై పడుతున్నారంటే ఇది ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమేనని పేర్కొన్నారు. రైతులు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే సీఎం అసలు స్పందించడం లేదనిరైతుల సమస్యలపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దారుణమని అన్నారు.ఇది రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమనేది స్పష్టంగా తెలుస్తోందని కేసీఆర్ ప్రభుత్వంలో ఒక్క రైతన్నకు కూడా యూరియా కొరత రాలేదని 24 గంటల కరెంట్ ఇచ్చి రైతుకు అండగా నిలిచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కాంగ్రెస్, బిజెపి రెండూ ఒకటే అని ఆరోపించారు. అధికారులు, మంత్రులు వెంటనే స్పందించి యూరియా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య పెదవురా మాజీ ఎంపీపీ సుందర్ రెడ్డి హాలియా పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి ఉరవకొండ వెంకటయ్య పొదిలి శ్రీనివాసు సురభి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోండి

### ఇన్చార్జి తహసిల్దార్ అనిల్ కుమార్

**తిరుమలగిరి (సాగర్) ఆగస్టు 26 (జనంసాక్షి):**
జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తిరుమలగిరి (సాగర్) ఇన్చార్జి తహసిల్దార్ అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న కుటుంబ పెద్ద మరణిస్తే , కుటుంబాన్ని పోషిస్తున్న మహిళకు 20 వేల రూపాయలు ఈ పథకం ద్వారా లభిస్తాయన్నారు . 01 ఏప్రిల్ 2017 తరువాత మరణించిన వ్యక్తుల కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుం దన్నారు. దీనికి కావలసిన పత్రాలు మరణ ధ్రువీ కరణ పత్రము , ఆదాయ ధ్రువీకరణ పత్రము 60 వేల రూపాయల లోపు, బ్యాంకు అకౌంట్ ,ఆధార్ కార్డు , రేషన్ కార్డు , దరఖాస్తు ఫారానికి జతచేసి ఈనెల 31వ తేదీ లోపు తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. దరఖాస్తు ఫారాలు తహసిల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు.



# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

## జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి




**ఖమ్మం , ఆగష్టు 26 (జనంసాక్షి)**
ఖమ్మం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయిమాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన తో పాటు కఠిన చర్యలు ఉంటాయి అని లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది, బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని, లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని, ఏ స్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్ లు అవుతున్నాయో పరిశీలించి ఆకస్మిక తనిఖీలు చేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పోస్టర్లు, కరపత్రాల ద్వారా చట్టం పై అవగాహన, ఆడపిల్లలు మగపిల్లలతో సమానమేనని, అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గర్భిణీలపై అంగన్వాడీ, ఆశా లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కువగా 5, 6 వ నెలల్లో అబార్షన్ లకు అవకాశం ఉంటుందని, వీరు పరీక్షలకు వచ్చేలా ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, పీవో ఎంసిహెచ్ డా. చందు నాయక్, పీవో ఎన్సివి డా. పి. వెంకట రమణ, ఏడి కె. శ్రీనివాసరావు, డిఎంసి ఎస్డీ. సమ్రీన్, జాగృతి ఎన్జిఓ ఎం. కుముదిని, అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహంలో పంపిణీ

**మేళ్లచెరువు (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు దేవాదాయ శాఖ ఉమ్మడి నల్లగొండ జిల్లా, బీసీ వెల్ఫేర్, కాల్ శ నివారణ శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహా లను వినాయక చవితి సందర్భంగా పూజలు నిర్వహించు కునేందుకు పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహం లను విద్యార్థు లకు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులు దేవాలయ కార్యనిర్ణాధికారి నాగేళ్ల శంబిరెడ్డి అందించారు ఇట్టి కార్యక్రమంలో ఎంఈఓ వెంకట రెడ్డి ఆర్ఐ జానకిరామ్ రెడ్డి మాజీ హెచ్ఎం నారపరెడ్డి దేవాలయం ముఖ్య అర్చకులు కొంకపాక శివ విష్ణువర్ధన్ శర్మ దేవాలయ సిబ్బంది కే కొండారెడ్డి ఎల్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జీపీ కార్మికుని కుటుంబానికి ఆర్ధికసాయం

**కారేపల్లి, అగష్టు 26(జనంసాక్షి) :**
కారేపల్లి గ్రామపంచాయతీ లో మృతి చెందిన మాజీ కార్మికుడు ఆదెర్ల వెంకటయ్య కుటుంబానికి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్ (టోనీ) ఆర్ధిక సాయం అందించారు. మంగళవారం వెంకటయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ ఆదేశాలతో వెంకటయ్య సంస్మరణ కార్యక్రమాన్ని ఆర్ధికసాయం చేశారు. ఈకార్యక్రమంలో సోసైటీ డైరక్టర్ అడ్డగోడ ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్మనియార్, తాజుద్దీన్, మాడే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు




**బోనకల్, ఆగష్టు 26 (జనంసాక్షి):**
ప్రపంచ మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారమని మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు తెలిపారు. మండలంలోని ముష్టికుంట్ల పురమ్మతల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సంగాపు దుర్గాప్రసాద్ సహకారంతో రూ.25 వేల వ్యయంతో 50 పనస మొక్కలను నాటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు హాజరై స్థానిక ఎస్ఐ పొదిలి వెంకన్నతో కలిసి ఆయన పనస మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డి మధు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రజలందరీ బాధ్యత అని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి రేపటి తరాలకు అందించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పచుకొని ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలని కోరారు. గ్రామం పట్ల అభిమానంతో సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్న సంగాపు దుర్గాప్రసాద్ ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సంగాపు తిరుపతయ్య, సంగాపు వెంకటనారాయణల జ్ఞాపకార్థం సంగాపు దుర్గాప్రసాద్ రూ.50 వేల వ్యయంతో 25 బల్లలను గ్రామంలోని ప్రధాన కూడళ్లలో వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ సైదులు, చిట్టంశెట్టి రాము, సంగాపు శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు బంధం శ్రీనివాసరావు కందికొండ శ్రీనివాసరావు, టిఆర్ఎస్ నాయకులు చల్దిప్రసాదరావు, సిపిఐ నాయకులు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి మండల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక..



**పెనుబల్లి, ఆగస్ట్ 26(జనంసాక్షి)**
భారత విద్యార్థి సమైక్య (ఎస్ఎఫ్ఐ) సత్తుపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పెనుబల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లొ మంగళవారం ఎస్ఎఫ్ఐ పెనుబల్లి మండలనూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్ష, కార్యదర్శి లుగా తెల్లూరి సందీప్,భూక్యా బాలాజీలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు,కార్యక్రమం లొ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు, జిల్లా కమిటీ సభ్యులు వెంకట లక్ష్మి,మల్లూరి సత్య, నియోజకవర్గ నాయకులు పర్వీన్, ప్రవీణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి



**ఖమ్మం, ఆగష్టు 26 (జనంసాక్షి)**
ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 46వ డివిజన్లో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఇళ్లలో పూజించే మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. అందరూ భక్తిశ్రద్ధలతో గణేష్ పండుగను నిర్వహించుకోవాలని, ఆ విఘ్నేశ్వరుడు ప్రజలందరినీ చల్లగా చూడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలుచేయాలి

## బీజేపీ ఆధ్వర్యంలో నేతల నిరసన ర్యాలీ

**బూర్గంపహాడ్ ఆగష్టు 26 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలు తక్షణమే అమలుచేయాలని, మండలవ్యాప్తంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ బూర్గంపహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సారపాక ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాని తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్కు అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్రెడ్డి మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా కాలువ వెళుతున్నా మండలంలో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు అందడంలేదని, మండలవ్యాప్తంగా ప్రతి ఎకరానికి సీతారామ నీళ్లు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. గిరిజన, గిరిజనేతర పోడు రైతులకు పట్టాదారు పాస్పుస్తకాలు మంజూరు చేసి అర్హత కలిగిన కుటుంబానికి రేషన్కార్డు ఇవ్వాలని, అర్హత ఉన్నా మండలంలో చాలామందికి ఇందిరమ్మ ఇండ్లు రాలేదని, అర్హులను జాబితాలో చేర్చాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తానన్న రూ.2500, వృద్ధులు, వికలాంగులకు ఆసరా పింఛన్లు రూ. 4 వేలు, రూ. 6వేలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో బీటీ రోడ్లు, సారపాకలో పలు రహదారులు గుంతలమయంగా మారాయని, గుంతల రోడ్లతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పారిశుధ్యంపై చర్యలు చేపట్టి గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా వైద్యశిబిరాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గోదావరి ముంపు ప్రాంత రైతులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని, ఆరు గ్యారెంటీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది పోస్ట్ లు భర్తీ చేయాలి - వై విక్రమ్



ఖమ్మం, (జనంసాక్షి):
వర్షాకాలంలో విష జ్వరాలు రావడంతో ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ పేషెంట్ లతో నిండింది అని, కానీ సరియైన వైద్య సదుపాయాలు లేక పేషెంట్ లు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు అని, వెంటనే జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రులు దృష్టి సారించి సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ మూడు రాష్ట్రాల నుంచి పేషెంట్ లు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి కి వస్తారని కానీ హాస్పిటల్ లో తగిన వైద్య సదుపాయాలు లేవు అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఖాళీ గా పెద్ద సంఖ్యలో వివిధ విభాగాల వారీగా డాక్టర్లు పోస్ట్ లు, సిబ్బంది పోస్ట్ లు ఖాళీ గా వున్నాయి అని, వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న పేషెంట్ లకు అనుగుణంగా బెడ్స్ సంఖ్య పెంచాలని కోరారు. పేదలకు ఉపయోగంగా వుంటున్న హార్ట్ వైద్య సేవలు నిరంతరం ఆటంకంగా వున్నాయి అని ఆరోపించారు. పర్మనెంట్ హార్ట్ డాక్టర్ ను నియమించాలి అని డిమాండ్ చేశారు. మోకాళ్ళ ఆపరేషన్ లకు కూడా వివిధ సాంకేతిక పరికరాలు లేకపోవడంతో కేవలం అడపాదడపా మాత్రమే మోకాళ్ళ ఆపరేషన్ లు జరుగుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. సీటి స్కాన్, %వఎస్త్ర%, తదితర టెస్ట్ లు కూడా సరిగ్గా జరగటం లేదు అని పేర్కొన్నారు. పేద పేషెంట్ లు బయటకు వెళ్లి ప్రయివేటు హాస్పిటల్ లో టెస్ట్ లు చేసుకోవడానికి వేలాది రూపాయలు ఖర్చు అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. నెఫ్రాలజీ, యూరలాజీ, తదితర టెస్ట్ లు కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వ హాస్పిటల్ వద్ద ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి విష్ణు, బోడపట్ల సుదర్శన్, నాగులు మీరా, చిన్న హుస్సేన్, సుభాష్, శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



**దమ్మపేట ఆగస్టు 26 (జనం సాక్షి):**
దమ్మపేట మండలం మందలపల్లి గ్రామ శివారులో ఉన్న చింతలచెరువులో తామర పువ్వులు కోసం సరదాగా స్నేహితులతో కలిసి వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించినాడు. మృతుడు మధ్యాహ్న వారి గుడానికి చెందిన పచ్చి గొల్ల ప్రవీణ్ వయస్సు 29 సంవత్సరాలుగా గుర్తించారు.మృతుడి మేనమామ తంగిరాల ఉమామహేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.



# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో ఘనంగా మదర్ తెరిస్సా జయంతి వేడుకలు

**మధిర, ఆగస్టు 26 జనంసాక్షి:**
స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో మదర్ తెరిస్సా జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ %ం% కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ శ్రీ బి. అంజన్ బాబు మదర్ తెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, మదర్ తెరిస్సా మానవతా సేవలకు చేసిన త్యాగం యువతకు మార్గదర్శకం అని పేర్కొన్నారు. నేడు జరగనున్న గణేశ్ చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని, వినాయక మండపాల్లో మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వినియోగించాలి అని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మట్టి వినాయకాల వలన పర్యావరణానికి మేలు జరుగుతుంది. కానీ ప్లాస్టిక్ వినియోగం వల్ల నీటి కాలుష్యం, పర్యావరణ సమస్యలు పెరుగుతాయ అని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ సి. హెచ్. చందు , ఇంచార్జ్ డిశ్రీనివాస్ రావు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రివేణిలో మదర్ తెరిసా జయంతి



ఖమ్మం, (జనం సాక్షి):
మిషనరీస్ ఆఫ్ చారిటీస్ స్థాపించి దీనులకు సేవ చేసిన భారతరత్న మదర్ తెరిసా జయంతి వేడుకలను త్రివేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలలో విద్యార్థులు తెచ్చిన పళ్ళు , బ్రెడ్, బిస్కెట్స్ మొదలైన వాటన్నిటిని ఒకచోట చేర్చి ఖమ్మం నగరంలో గల వివిధ అనాథ శరణాలయాలకు వృద్ధాశ్రమాలకు పంపించడం జరిగింది. ఇక్కడ విద్యార్థుల ద్వారా సేకరించబడిన పండ్లు ఇతర ఆహార పదార్థాలను వృద్ధులకు పంపిణీ చేశారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ చెప్పే మాటలు కంటే చేసే పనుల వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని సాయం చేయాలనేటువంటి మాటలతో కాక చేతలలో దానిని చూపించాలని విద్యార్థులు మానవ సేవను అలవాటు చేసుకున్నట్లయితే అది మాధవ సేవ అని అన్నారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సేవా గుణాన్ని కలిగి ఉండాలని దీనుల పట్ల జాలి దయ కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చారిటీలో భాగంగా జై జవాన్ జై కిసాన్ కార్యక్రమానికి గవర్నర్ గారికి ఒక లక్ష రూపాయలు విరాళం అందచేసిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు, పాఠశాల సిఆర్ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# భూ భారతి దరఖాస్తులకు పట్టాలివ్వాలి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్

టేకులపల్లి, ఆగస్టు 26 (జనంసాక్షి):
ప్రభుత్వం చేపట్టిన భూభారతి పథకం ద్వారా రైతుల భూములకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు,అఖిల భారత రైతుకూలి సంఘం (ఏ ఐ కె యం ఎస్) జిల్లా నాయకులు భుక్య హర్జా డిమాండ్ చేశారు. మంగళవారం టేకులపల్లి లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి పథకం ద్వారా సర్వే నిర్వహించి సంవత్సరం పూర్తి అయినప్పటికీ ప్రభుత్వం రైతులకు పట్టాలను ఇవ్వలేదని అన్నారు.ఆగష్టు 15వరకు సర్వే అయిన ప్రతి రైతుకు పట్టాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం రైతులకుపట్టాలను ఇవ్వలేదని అన్నారు.తక్షణమే పట్టాలు ఇవ్వాలని, లేని యెడల సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోఅఖిల భారత రైతుకూలి సంఘం మండల కార్యదర్శి ఎట్టి నరసింహారావు, నాయకులు భుక్య నర్సింగ్, అనంతోజు చంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన




**హుజూర్ నగర్ , ఆగస్టు 26 (జనంసాక్షి):**
తరచుగా న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులను వారు తీవ్రంగా ఖండిస్తూ అందుకు నిరసనగా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ హైదరాబాదులోని కూకట్ పల్లి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తన్నీరు శ్రీకాంత్ పై దుండగులు దాడి చేసి అతనిని తీవ్రంగా గాయపరచడం హేయమైన చర్యగా అభివర్ణించారు. చట్ట పరిధిలో చట్ట ప్రకారం విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులపై భౌతిక దాడులకు పాల్పడడం అత్యంత దుర్మార్గం అన్నారు. న్యాయవాదుల రక్షణ కొరకు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. తమ విధుల బహిష్కరణ కార్యక్రమానికి సహకరించవలసిందిగా అభ్యర్థిస్తూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లకు న్యాయవాదులు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు వట్టికూటి అంజయ్య, కమతం నాగార్జున, ఉదారి యాదగిరి, నాగేష్ రాథోడ్, శ్రీను నాయక్, వెంకటేష్ నాయక్, రమణారెడ్డి, రామ లక్ష్మారెడ్డి, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, చనగాని మహేష్, బుడిగె నరేష్, అడవి రాముడు, రామినేని వెంకటేష్, కుక్కడపు సైదులు, శంకర్ నాయక్, చక్రాల వెంకటేశ్వర్లు, దాసరి మోహన్, కుక్కడపు నరసింహారావు, జుట్టుకొండ సంధ్య, రామారావు, మద్దుల నాగేశ్వరరావు, మంత్రి ప్రగడ నరసింహారావు, నాగపాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఎం పార్టీ ఏ జెండా

## కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం పార్టీ రాష్ట్ర సభ్యులు



**తుంగతుర్తి ఆగస్టు 26 (జనం సాక్షి)**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు మంగళవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో సిపిఎం పార్టీ పోరుబాటలో భాగంగా గ్రామంలో సర్వే నిర్వహించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామని చెప్పిన నిజమైన లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ వాళ్లకు సంబంధించిన వారికి మాత్రమే ఇళ్లను ఇవ్వడం జరిగిందని అన్నారు దీని ద్వారా నిజమైన అర్హత కలిగిన పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ వారికి నచ్చిన వాళ్లకు అర్హత లేకున్నా ఇళ్లను ఇచ్చి నిర్మాణం చేపడుతున్నారని ఇల్లు రాని కడు పేదలు తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంపటి గ్రామంలో జరిపిన సర్వేలో పూర్తిగా ఇల్లు లేకుండా కూలిన గోడలు రేకులతో నిర్మించిన ఇండ్లకు అవకాశం కల్పించలేదని అన్నారు అర్హత కలిగిన వారికి వృద్ధాప్య పింఛన్లు గాని వితంతు పింఛన్లు గాని వికలాంగుల పింఛన్లు రాక బాధపడుతున్నారని అన్నారు గ్రామాలలో ఉన్న ప్రజా వైద్యశాలలో డాక్టర్ ఉన్న ఏఎన్ఎంలున్న అనారోగ్యానికి గురైన ప్రజలకు కనీస వసతులు లేక మందులు లేక స్తోమత లేకుండా ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి వైద్యం చేసుకుంటున్నారని దీనిపై అధికారులు దృష్టి పెట్టి కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు ఇప్పటికైనా మండల అధికారులు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి కడు నిరుపేదలకు అన్ని వసతులను కల్పించే దాంట్లో శ్రద్ధ చూపాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు శాఖ కార్యదర్శి జాజుగల ముత్తయ్య గోవిందా చారి యాదగిరి ముత్తయ్య ఇతర సభ్యులు పాల్గొన్నారు

# ఎన్ఎస్ఎస్‌కు దేవరకొండ ఆణిముత్యం ఎన్నిక

## డిగ్రీ కళాశాల తరపున మరెన్నో విజయాలు సాదించాలి



దేవరకొండ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆర్ మమత అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎన్ఎస్ఎస్ కు ఎంపికైనట్లు బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ తెలిపారు. తమిళనాడులోని తంజావూరు లో నిర్వహించిన ఈ జాతీయస్థాయి ఇంటిగ్రేటెడ్ శిబిరానికి ఎంపికైన మమతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ శిబిరంలో ఎంపికైన విద్యార్థులు జనవరి 26న ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్లో పాల్గొంటారని తెలిపారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం దేశ రాజధానిలో జరిగే పరేడ్ కు ఎంపిక కావడం మా కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

జనంసాక్షి @ దేవరకొండ



# బంక మట్టి వినాయక విగ్రహాల పంపిణి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తా జై శ్రీరాం అపార్ట్మెంట్ లోని సదాచార్ ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్తా ఉచిత బంకమట్టి విగ్రహాలను పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సదాచార్ ట్రస్ట్ ద్వారా 10 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం గణేష్ చవితికి ఉచిత బంక మట్టి విగ్రహాలను పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కొరకు బంక మట్టి విగ్రహాలను పూజించాలని, గణేష్ నవరాత్రులను సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదాచార్ ట్రస్ట్ సభ్యులు మిర్యాల శివ కుమార్, హనుమండ్ల పిచ్చిరెడ్డి, అమంచి రాధాకృష్ణ, ఈగా విజయలక్ష్మి, మిర్యాల కవిత, ఇమ్మడి పద్మ, హనుమండ్ల పుష్ప, కంచర్ల లీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బొలెరో వాహనం ఢీకొని బాలిక మృతి

కొండమల్లేపల్లి, ఆగస్టు 26 (జనంసాక్షి):



బొలెరో వాహనం ఢీకొని బాలిక మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బాపూజీ నగర్ లో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాపూజీ నగర్ గ్రామానికి చెందిన పీట్ల అక్షర తండ్రి రాజా బాలిక వయస్సు సుమారు మూడున్నర సవంత్సరాలు బాలిక పాఠశాలకు వెళ్లడానికి తన నాన్నమ్మతో కలిసి తన గ్రామంలోని ఎన్ హెచ్ 167 రోడ్డు ప్రక్కన నిలబడగా దేవరకొండ నుండి కొండమల్లేపల్లి వైపు అతివేగంగా వెళుతున్న బొలెరో వాహనం నడుపుతున్న బొలెరో వాహన డ్రైవర్ నిరంజన్ గ్రామం పీఏ పల్లి తన వాహనాన్ని అతివేగంగా జాగ్రత్తగా నడిపి రోడ్డు పక్కన నిలుచుని ఉన్న పీట్ల అక్షరకు బలంగా ఢీకొట్టగా తలకు బలమైన రక్తంతో గాయం అవ్వగా చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయిందని మృతురాలు తండ్రి పీట్ల రాజా తండ్రి చిన్న వెంకులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.



# ట్రినిటీ స్కూల్లో వినాయక చవితి వేడుకలు

చౌటుప్పల్, ఆగస్టు 26 (జనం సాక్షి):
పట్టణ కేంద్రంలోని ట్రినిటీ స్కూల్లో వినాయక చవితి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వినాయకుని ఆకారంలో కూర్చుని ప్రదర్శించిన ప్రతిరూపం ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు మట్టితో తయారు చేసిన వినాయకుని ప్రతిమను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలను కాకుండా మట్టి వినాయకులను మాత్రమే పూజించాలని సూచించారు. వినాయక చవితి పండుగ పర్యావరణంతో ముడిపడి ఉందని, పూజలో ఉపయోగించే పత్రిలో వివిధ రకాల ఔషధ మొక్కలు ఉంటాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్‌ను నిషేధించి, జూట్ బ్యాగులను వాడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ఉపాధ్యాయులు అనూష, చందన, జ్యోతి, రత్న, భార్గవి, సింధు, శిరీష, అనసూయ, లావణ్య, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి నీ పూజించండి

## పర్యావరణాన్ని కాపాడండి:తహసిల్దార్ లాల్ బహుదూర్

## యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

**రామన్నపేట, ఆగస్టు 26 (జనంసాక్షి):**
మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని తహసీల్దార్ లాల్ బహుదూర్ మండల ప్రజలకు సూచించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో యజ్ఞ ఫౌండేషన్ అధ్వర్యంలో మంగళవారం 108 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక తహసిల్దార్ చేతుల మీదుగా ప్రారంభించి, పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి, పర్యావరణం కాపాడటంలో యజ్ఞ ఫౌండేషన్ వారు చేపట్టిన వినూత్న కార్యక్రమం అందరికీ



ఆదర్శంగా నిలిచి పర్యావరణం కాపాడటంలో తమవంతుగా కృషి చేస్తూ చక్కటి కార్యక్రమం చేపట్టినా వారందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, సంస్థ అధ్యక్షులు పాలెం వెంకటేష్, మహేందర్ కుమార్, హరినాథ్, ఉదయ్ కిరణ్ , సాయి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి క్రీడలకు క్రిష్ణవేణి విద్యార్థుల ఎంపిక

**రామన్నపేట, ఆగస్టు 26 (జనంసాక్షి):**
జిల్లా స్థాయి క్రీడా పోటీలకు మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కబడ్డీలో అండర్ 17 విభాగంలో బి. చైత్ర, కె. వర్షిత , కె.శివ, పి. అక్షయ్, ఎస్. చరణ్, సి హెచ్ సందీప్ , ఖో ఖో విభాగంలో పి.భానుప్రకాష్, కె .శివ, వాలీబాల్ విభాగంలో ఎన్ అనుశ్రీ, అండర్ 14 కబడ్డీ విభాగంలో ఇ. శ్రీవిద్య, పి. నిశిత, బి.శశాంక్, ఎన్.వరుణ్, పి.మత్స్యగిరి, ఖో ఖో విభాగంలో మత్స్యగిరి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, అందుకు ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం . ప్రవీణ్ కుమార్ ను ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె. మణి తో ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.



### జాతీయ కుటుంబ ప్రయోజనం పథకానికి

# దరఖాస్తుల ఆహ్వానం

## తహసీల్దార్ శ్రీధర్ బాబు



**చందంపేట ఆగష్టు 27 (జనంసాక్షి):** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసు కోవాలని మంగళవారంతహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తహసిల్దార్ శ్రీధర్ బాబు అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఈ పథకం కింద దారిద్ర్య రేఖ దిగువనున్న ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పురుష లేదా మహిళ సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి 20వేల రూపాయల నగదు సహాయాన్ని కుటుంబానికి అందించడం జరుగుతుందని అన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను సంబంధిత తహసీల్దార్ , లేదా గ్రామపంచాయతీ కార్యాలయంలో సమర్పించాలని, దరఖాస్తు తో పాటు, మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం ,వ్యక్తి గత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా 60 వేల కంటే తక్కువ ఆదాయ ధ్రువ పత్రం జత చేయాలని, అదేవిధంగా సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, వయస్సు, కుటుంబ సభ్యుని ధ్రువపత్రం, ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలతో పాటు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలని తహసీల్దార్ పేర్కొన్నారు.



### పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాసవి క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో

## మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ

**భువనగిరి (జనంసాక్షి):**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాసవి క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో స్థానిక కెనరా బ్యాంక్ ముందు వినాయక చవితి సందర్భంగా వినాయక మట్టి విగ్రహాలను ఉచిత పంపిణి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా తునికల శాఖ కొలతల అధికారి కందగట్ల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఇట్టి కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు బిజ్జాల మహేశ్, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్,కోశాధికారి జంగాల హనుమంతరావు, జోన్ చైర్మన్ ఆకుల రమేష్, క్లబ్ మాజి అధ్యక్షులు, మంచాల ఋషికేష్, చందా మహేందర్ గుప్తా, మంచికంటి రవికుమార్, పసుపునూరి మనోహర్,నూనె వెంకటేశ్వర్లు, మార్త వెంకటేష్, పాలకూర్తి వేణుమాధవ్, చీకటిమల్ల రాములు,కోడితాల నవీన్,పులిగిల్లా సోమచంద్ర గుప్తా,దోగిపర్తి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు



### తెలంగాణ సామాజిక చైతన్య వేదికను రాష్ట్రవ్యాప్తంగా, మండల వ్యాప్తంగా చైతన్య పరచాలి

**సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 26 (జనంసాక్షి)**
సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికని రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా మండల వ్యాప్తంగా కూడా చైతన్య పరచడానికి చైతన్యవంతమైన యువకుడైన పల్లె వెంకటరెడ్డి నియమిస్తున్నామని తెలియజేశారు. నాకు బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామి కి హృదయపూర్వక ధన్యవాదాలు శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ ముదిరాజ్ ,జిల్లా అధ్యక్షుడు సింగం కృష్ణ, రాష్ట్ర నాయకుడు దువ్వ నవీన్, సందీప్ యాదవ్, ఎర్రోళ్ల గిరి, ఆర్పి రాములు, తదితరులు పాల్గొన్నారు.

### గెజిటెడ్ హెచ్ఎం కు శుభాకాంక్షలు తెలిపిన

# టిఎస్‌యుటిఎఫ్ మర్రిగూడ మండల కమిటి

**మర్రిగూడ, ఆగస్టు 26 (జనంసాక్షి)**
గెజిటెడ్ హెచ్ఎం కు శుభాకాంక్షలు తెలిపిన టిఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల కమిటి.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడ నూతన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన జాటోత్ రూప్ సింగ్ ను మంగళవారం టిఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా సత్కారం తో శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా టి ఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు నాగవరం శ్రీనివాసరావు, పున్న కృష్ణయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడ , స్కూల్ కాంప్లెక్స్ మర్రిగూడ పరిధిలోని పాఠశాలల విద్యార్థుల విద్యా భివృద్ధికి ,ప్రభుత్వ విద్య బలోపేతానికి నాణ్యమైన విద్య




అందించుటకు కృషి చేయాలని ఆ సందర్భంగా వారు కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ మండల ఉపాధ్యక్షులు ఎస్.వెంకట్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పి. నాగేంద్రమ్మ, బి. రమాదేవి , వి.సుధారాణి, ఎన్.లలిత,జి.కల్పన, సిరజుద్దీన్, నాగేశ్వరరావు, రమేశ్ ఐఇఆర్పి, పాల్గొని శు భాకాంక్షలు తెలియజేసినారు.



### మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మధు

**గుర్రంపోడు ఆగస్టు 26 (జనంసాక్షి)**
గుర్రంపోడ్ మండలం కొప్పోల్ గ్రామంలోని రామాలయంలో కస్తూరి ఫౌండేషన్ వారి సౌజన్యంతో మంగళవారం చేపట్టిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఎస్సై పసుపులేటి మధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,అందుకు ఇంటింటా మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# మానవతా సేవకు ప్రతిరూపం మదర్ థెరిస్సా



### బేతెస్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో చార్లెట్ అనాధ పిల్లల ఆశ్రమంలో పండ్ల పంపిణీ

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
మానవతా సేవకు ప్రతిరూపం మదర్ థెరిస్సా అని ఉమ్మడి నల్గొండ జిల్లా ఆల్ ఇండియా పెడరేషన్ అఫ్ మదర్ థెరిసా సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ ఆర్థిక ధర్మకర్త దుర్గం ప్రభాకర్ అన్నారు. మంగళవారం చార్లెట్ ఆనాధ పిల్లల ఆశ్రమంలో భారత రత్న సేయింట్ మదర్ థెరిసా జయంతి సందర్భంగా బేతెస్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహణ ధర్మకర్త దుర్గం కరుణశ్రీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాథలకు, వ్యాధిగ్రస్థులకు అమ్మ మదర్ థెరిసా జన్మదినం రోజే మొదటి కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. సేవా మూర్తి మదర్ థెరిస్సా స్ఫూర్తితో ఎన్నో మంచి కార్యక్రమాలను భవిష్యత్తులో నిర్వహిస్తామన్నారు.సార్వత్రిక కార్యదర్శి మీసాల సైదులు, ఉమ్మడి నల్గొండ జిల్లా ఆల్ ఇండియా పెడరేషన్ ఆఫ్ మదర్ థెరిసా సోషల్ ఆర్గనైజేషన్ చైర్మన్ ఆర్థిక ధర్మకర్త దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ మదర్ థెరిసా 1910 ఆగష్టు 26న అల్బేనియా దేశంలో జన్మించారని, భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ అఫ్ ఛారిటీని కలకత్తాలో 1950లో స్థాపించినట్లు తెలిపారు.45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారత దేశంలో, ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ, పేదలకు, రోగులకు, అనాథలకు, మరణశయ్యపై ఉన్నవారికి పరిచర్యలు చేశారన్నారు.1970 నాటికి మానవతా వాదిగా, పేద ప్రజల, నిస్సహాయులకు అనుకూలంగా అంతర్జాతీయ స్థాయిలో కీర్తి లభించిందన్నారు. తన మానవ సేవకు గాను 1962లో పద్మశ్రీ, 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని, 1980లో భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్నను పొందినట్లు తెలిపారు.మదర్ థెరీసా మిషనరీస్ అఫ్ ఛారిటీ బాగా విస్తృతమై, ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి హెచ్ఐవి, కుష్టు, క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను, గృహాలను,ఆహార కేంద్రాలను, బాలల, కుటుంబ సలహా కార్యక్రమాలను,అనాథ శరణాలయాలను, పాఠశాలలను స్థాపించిందన్నారు.ఈ కార్యక్రమంలో చార్లెట్ ఆనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ జలగం జేమ్స్, సూర్యాపేట పట్టణ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ ప్రశాంత్ కుమార్, చివ్వెంల మండలం అధ్యక్షులు రెవ జి.బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్, రెవ పంది మార్క్, పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ మొరుగురి రూబెన్,రెవ టి.కిరణ్ బాబు, జాటోత్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి..
- భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించుకోవాలి..
- ప్రజలందరికి వినాయకచవితి శుభాకాంక్షలు..
- సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



**హాలియా, జనంసాక్షి**
వినాయకుడి ఆశీస్సులు ప్రజ లందరిపై ఉండాలని.. ఐక్యతతో పాటు భక్తిశ్రద్దలతో ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలను జరుపుకోవాలని కోరతూ నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ప్రజలందరికి వినాయకచవితి శు భాకాంక్షలు తెలిపారు. ఎటువంటి విఘ్నాలు కలుగకుండా తెలంగాణ సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఏక దంతుడి దీవెనలతో ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేలా గణపతి నవరాత్రోత్సవాలు జరుపు కోవాలని అయన విజ్ఞప్తి చేశారు.

## రికార్డులు పరిశీలించిన డిపివో





హాలియా, ఆగస్టు 26 జనంసాక్షి
హాలియా మున్సిపాలిటీ నుండి విడివడిన ఇబ్రహీంపేట గ్రామపంచాయతీకి మున్సిపాలిటీ నుండి రావాల్సిన ఆస్తులు, సిబ్బంది, రికార్డ్స్ తదితరాలుగురించి జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో ) వెంకయ్య అనుముల ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీడీ ఏం ఏ, పి ఆర్ కమిషనర్ ల నుండి అధికారిక పత్రాలు వచ్చేదాక గ్రామాన్ని మున్సిపాలిటీ పర్యవేక్షణ చేయాలని డీపీవో సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గ రెడ్డి, ఎంపీడీఓ సుజాత, ఎంపీవో ఘనపురం నిరంజన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఇబ్రహీంపేట గ్రామానికి వెళ్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగా రెడ్డి**



**హాలియా, ఆగస్టు 26 జనంసాక్షి**
వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతిని పూజిద్దామని.. వినాయక చవితి పండుగ అనగానే మనకు కనిపించేది గణపతి విగ్రహాల కోలాహలం, అలం కరణలు, నిమజ్జనాల సందడి అని..కానీ మనం ఉపయోగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, కెమికల్ రంగులు పర్యావరణా నికి తీవ్ర ముప్పు కలిగిస్తున్నాయని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగా రెడ్డి అన్నారు. సహజ సిద్ధమైన, పర్యావరణ హితమైన పూజ పద్ధతులు పాటిస్తే భవిష్యత్తు తరాలకు పరిశుభ్రమైన నదులు, చెరువులు, ప్రకృతి అందిస్తాం అని చెప్పారు.

## నోముల చంద్రమ్మ గారి కుటుంబ సభ్యులకు పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**చందంపేట ఆగష్టు 26(జనం సాక్షి)**
చందంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ నోముల మల్లయ్య గారి తల్లి నోముల చంద్రమ్మ గారు కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని నేడు చందంపేట మండల కేంద్రంలో వారి నివాసం వద్ద వెళ్లి నోముల చంద్రమ్మ గారి కుటుంబ సభ్యులకు పరామర్శించి, ప్రభుత్వం నుంచి వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .వారితో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కో ఆప్షన్ సభ్యులు,%చీూఖ×% నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**చింతపల్లి, ఆగస్టు 26(జనంసాక్షి)**
అర్హత కలిగిన కుటుంబాలు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తు చేసుకోవాలనిచింతపల్లి ఎమ్మార్వో రమాకాంత్ శర్మ సూచిం చారు.. ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన దరఖాస్తుదారులకు ఈ పథకం కింద రూ.20,000/- ఆర్థిక సహా యం అందజేయబడుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక జీవ నాధారాన్ని కోల్పోయిన కుటుంబాలకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం వర్తిస్తుందని అన్నారు. ప్రాథమిక జీవనాధార వ్యక్తి మరణించినట్లయితే, అతని వయస్సు 18 ఏళ్ల పైబడి, 60 ఏళ్ల లోపు ఉండాలని సూచించారు. అర్హులైన వారు మీ-సేవ ద్వారా దర ఖాస్తు చేసుకోవాలని అవసరం లేదని తెలిపారు.ఎన్ ఎఫ్ బి ఎస్. లబ్ది పొందాలనుకునేవారు మృతుడి మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకంతో దరఖాస్తు చేసుకొని తహ సిల్దార్ కార్యాలయంలో సమర్పించగలరు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి



ఎన్నికల బందోబస్తు విధి విధానాల గురించి మరియు పోలీస్ సిబ్బంది యొక్క ఆరోగ్య సంరక్షణ సమస్యల గురించి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ %ూచీణ% ప్రసాద్, ఎస్సైలు లక్ష్మయ్య , లింగారెడ్డి, సైదులు ఏఎస్ఐ రాములు నాయక్, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరావు,జానకి రాములు,కానిస్టేబుల్స్, సైదా నాయక్, శ్రీను నాయక్, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, కిషన్ నాయక్, బొంత రమేష్,మహేష్, కుంచం సైదులు, బాల్తి సైదులు, ఉష, సుజాత, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.



## గోపా ఆధ్వర్యంలో నాతి సవీందర్ కుమార్ గౌడ్ కు ఘన సన్మానం




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న కలెక్టరేట్ లో జరిగిన వేడుకల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నాతి సవీందర్ కుమార్ గౌడ్ ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా గౌడ ప్రొఫెషనల్స్ అండ్ అఫీషియల్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సవీందర్ కుమార్ గౌడ్ ను మంగళవారం ఘనంగా సన్మానించారు.అనంతరం గోపా జిల్లా కమిటీ అధ్యక్షులు బూర రాములు గౌడ్ మాట్లాడుతూ బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేలా చేసిన సేవలను గుర్తిస్తూ సవీందర్ కుమార్ కి ప్రశంసా పత్రం రావడం అభినందనీయమన్నారు.సీనియర్ న్యాయవాది, ఒకటో అదనపు కోర్ట్ అదనపు పబ్లిక్ ప్రాస క్యూటర్ నాతి సవీందర్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదులు కాలానికి అనుగుణంగా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.భవిష్యత్తులో కూడా బాధితుల పక్షాన ప్రభుత్వం తరపున విధులు నిర్వహిస్తానని,తాను అందించిన సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం రావడంతో బాధ్యత మరింత పెరిగింద న్నారు.ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి యరగాని లక్ష్మయ్యగౌడ్, సీనియర్ జర్నలిస్టులు అయితగాని రాంబాబు గౌడ్, భూపతి రాములు గౌడ్ ,నామాల గురుమూర్తి గౌడ్, అంతటి విజయ్ గౌడ్, దోరేపల్లి రమేష్ గౌడ్, బెల్లంకొండ పుల్లయ్య గౌడ్,బొమ్మగాని సైదులు గౌడ్, ఖమ్మంపాటి జానయ్య గౌడ్, భూపతి నారాయణ గౌడ్, చీకూరి. లక్ష్మణ్ గౌడ్, బూర సుధాకర్ గౌడ్, కొండా రమేష్ గౌడ్, యరగాని లక్ష్మీ నారాయణ గౌడ్, కొత్త పుల్లయ్య గౌడ్, కోలా సైదులు గౌడ్, కట్ల అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులు దరఖాస్తులు చేసుకోవాలి



**హాలియా, ఆగస్టు 26 జనం సాక్షి**
జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన కుటుంబాలకు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేస్తుందని మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి తెలిపారు. హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద కుటుంబ పెద్ద (ఆధారదారు /బ్రెడ్ విన్నర్) 2017 సంవత్సరం నుండి నేటి వరకూ (26.08.2025 వరకు) కాలంలో మరణించిన కుటుంబాలకు, ప్రభుత్వం తరపున ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలిపారు.అర్హులైన కుటుంబాలు దరఖాస్తు పత్రం,రేషన్ కార్డు ప్రతులు, మరణ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు ప్రతులు, బ్యాంక్ పాస్‌బుక్ ప్రతులు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నంబర్ తో దరఖాస్తు చేసుకోవాలని, మరణించిన వ్యక్తి వయస్సు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు వారు మాత్రమే అర్హులని తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 29 శుక్రవారం సాయంత్రం 5.00 గంటల వరకు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. హాలియా పట్టణంలోని అర్హత కలిగిన కుటుంబాలు వెంటనే తమ దరఖాస్తులను సంబంధిత వార్డ్ ఆఫీసర్లకు సమర్పించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ సూచించారు.అదేవిధంగా, వార్డ్ ఆఫీసర్లు అర్హులైన కుటుంబాలను గుర్తించి, అవసరమైన దరఖాస్తులు, పత్రాలను సేకరించి, సంబంధిత విభాగానికి పంపించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి ఆదేశించారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

- సంక్షేమ పథకాలకు ప్రజల్లో విశేష స్పందన..
- ప్రజా పాలన అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది..
- అవ్వా! నేను మీ కష్టం - సుఖం..
- తెలుసుకుని పరిష్కారించడం కోసం వచ్చాను..
- ఎమ్మెల్యే లినేనావత్ బాలు నాయక్..



**చందంపేట ఆగష్టు 26 (జనంసాక్షి)**
చందంపేట మండల కేంద్రంలో జనహిత - ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ మరియు ప్రజలతో కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పర్యటించి,గ్రామ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కారించిన దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ జనహిత మార్నింగ్ వాక్ కార్యక్రమం దేవరకొండ ప్రజల గొంతుక. అనే ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామ సమస్యలు మరియు ప్రజల కష్టాలు తెలుసుకుంటూ వాటికి పరిష్కారం చూపించేందుకు తాను కట్టుబడి ఉన్నారన్నారు.ప్రజలతో కలిసి నడవడం వారి సమస్యలను వినడం వాటికి పరిష్కారం చూపడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని హామీ ఇచ్చారు.పలు వార్డులలో పర్యటిస్తూ నూతనంగా 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.రైతు రుణమాఫీ , రైతు భరోసా , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇళు ,, సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలకు ప్రజల్లో మంచి స్పందన ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు,వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట పట్టణ జ్యువెలరీ అసోసియేషన్ అధ్యక్షులుగా అంతటి విజయ్ కుమార్ గౌడ్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణ జ్యువెలరీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా అంతటి విజయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మన్నెం సింహాద్రి యాదవ్, కోశాధికారిగా బూర్లె మధుసూదన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాపారులు గునగంటి రాములు, అంతటి రాములు, గుండా ఉపేందర్, అంతటి కృష్ణ, బోనగిరి పవన్ కుమార్, శ్రీరాముల శ్రీనివాస్, ఆకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, మాదకద్రవ్యాలు అరికట్టేందుకు ప్రజలంతా భాగస్వామ్యం కావాలి

### అవగాహన పోస్టర్ ఆవిష్కరించిన ఎస్ఐ మోహన్ బాబు

**హుజూర్ నగర్ ఆగస్టు 26 (జనంసాక్షి):**
గంజాయి, డ్రగ్స్ మాదక ద్రవ్యాలు అరికట్టేందుకు ప్రజలంతా భాగస్వామ్యం కావాలని హుజూర్ నగర్ ఎస్ఐ బండి మోహన్ బాబు అన్నారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి, మాదకద్రవ్యాలు ఆన్లైన్ బెట్టింగ్ యాప్ వద్దు, మన ఆరోగ్యమే ముద్దు అనే నినాదంతో అవగాహన పోస్టర్ ను ఎస్ ఐ మోహన్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో గంజాయి, మాదకద్రవ్యాల వాడకం ఒక భయంకరమైన సమస్యగా మారింది. డ్రగ్స్ ఒకసారి అలవాటు అయితే అది చదువు, ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుంది. ఈ సమస్యను ఎదుర్కోవడంలో కేవలం పోలీస్ వ్యవస్థ మాత్రమే కాదు, సమాజం అంతా, విద్యార్థులు, ఉపాధ్యయులు, తల్లిదండ్రులు కలిసికట్టుగా ముందుకు రావాలి. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మీసాల



వీరబాబు, టౌన్ అధ్యక్షుడు ఇందిరాల నరేష్, పట్టణ కమిటీ సభ్యులు, గోబ్బి రాము, రామాల అనిల్, నక్కినబోయిన శంకర్, జడ సాయి, కె. సాయి, జడ గోపి, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షుడిగా కలుకూరి రాజు

**[illegible] 26 [illegible]:**



భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం నూతన గణేష్ ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కలుకూరి రాజు, ఉపాధ్యక్షుడిగా నవీన్ రెడ్డి, కార్యదర్శిగా రాసాల సాయి, సెక్రటరీగా శ్రీకాంత్ కర్నూరి, కప్పల శేషుల, గౌరవ సభ్యులుగా కలుకూరి పాండు, బూరుగు శివ, ఈరట్టు మహేష్, కలుకూరు ప్రవీణ్, కల్కూరు లింగస్వామి, కలుకూరి కిషోర్, నాంపల్లి వెంకటేష్, అప్ప స్వామి కుమార్ లను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు కలుకూరి రాజు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను మరింత విశేషంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

### రెండేళ్లయిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ లేని

# నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం

### బీఆర్ఎస్ జిల్లా నాయకులు పోకల రాజు



మాడ్గులపల్లి ఆగస్టు 26 (జనంసాక్షి):
స్థానిక సంస్థల ప్రజాపతినిధుల పదవీకాలం పూర్తి అయి రెండోళ్ళు గడిచినప్పటికీ నేటి వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ లేని నిస్సహయ స్థితిలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోకల రాజుఆరోపించారు.
మంగళవారం మాడ్గులపల్లి మండలం కల్వలపాలెం గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోకల రాజు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు గ్రామాలలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరుపటానికి బయపడి కాలయాపన చేస్తూ ప్రత్యేక అధికారులతోపరిపాలనకొనసాగిస్తున్నారు.
దీంతో గ్రామాల అభివృద్ధి కుంటుబడి కనీస వసతులు లేక గ్రామ ప్రజలు తమ అవసరా లను ఎవరికిచెప్పుకోవాలో అర్థంకాక ఇబ్బంది పడుతున్నారన్నారు.
గ్రామాలలోపరిపాలనపూర్తిగాకుంటుబడి పోయి కనీసం గ్రామపంచాయతీ మోటార్ కాలిపోతే రిపేర్ చేయడానికి పంచాయితీగా ఎకౌంట్ లో డబ్బులులేని నిస్సహాయ పరిస్థితి నేడు తెలంగాణ గ్రామపంచాయతీలలో సాక్షాత్కరిస్తుందన్నారు. సమస్యలను పరిష్కరించాలని గ్రామ కార్యదర్శులకు విన్నవించుకుంటే డబ్బు లేనిది మేమేం చేయలేమని చేతులెత్తేస్తున్నారన్నారు .దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలుగా చెప్పుకునే భారతదేశంలో గ్రామ పరిపాలన స్తంభించి రెండు సంవత్సరాలు కావస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వా నికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయమన్నారు. గ్రామ పంచయతీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే పరిస్థితి ఎక్కడ కనిపించడం లేదని, స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యేలు జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రుల మెప్పుకోసం అటు ఇటు తిరుగుతున్నారు తప్ప గ్రామాలను పట్టించుకునే పరిస్థితులలో లేరన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గానికి గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన నీధులు తప్ప ప్రస్తుత ఎంఎల్ఏ లు ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదన్నారు. ఇప్పటివరకు ఎక్కడ తట్టెడు మట్టి పోసిన దాఖలు లేవని ఆయన అధికార పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఉచిత ఇసుక అనుమతులు తీసుకొని ఇసుక వ్యాపారం చేస్తున్నారని,వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్ లలో ప్రజలు అధికార పార్టీ నాయకులకు కరువు కాల్చి వాతపెట్టి తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కాఫీ కొట్టి వాటికి ఎక్కువ ఇస్తామని ప్రజలని మోసం చేసి ఆరు గ్యారెంటీ ల పేరుతో ఒక్కోగ్యారెంటీ లో నాలుగు ఐదు ఆప్షన్ లు పెట్టీ ఏ ఒక్క పథకం పూర్తిగా అమలు చేయకుండా రైతు బంధు 15000,రెండు లక్షల రుణమాఫీ, కళ్యాణ లక్మి తులం బంగారం, మహిళలకు 2500,రాజీవ్ యువ వికాసం,నిరుద్యోగ భృతి ,ఆసరా ఫెక్షన్ 4000, తో పాటు 5000 ,రైతు కూలీల కు 12000,కౌలు దారులకు రైతు బంధు అని 420 అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలు మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండు సంవత్సరాలు కావొస్తున్న చేసింది ఏమీ లేదని మంది పడ్డారు .ఇకనైనా ప్రభుత్వం స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించి గ్రామాల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు.

### ప్రజా సమస్యలపై 30న జరిగే మహా ధర్నాను

# జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య



**రామన్నపేట, ఆగస్టు 26 (జనంసాక్షి):**
రామన్నపేట మండల వ్యాప్త ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఆగస్టు 30న తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రామన్నపేట మం డల వ్యాప్తంగా అనేక ప్రజా సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక పారిశుద్ధ్యం అస్త వ్యస్తంగా మారిందని, అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారై ప్రమాదాలకు కారణ మవుతున్నాయని, ప్రధానమైన రూట్లలో బస్సు సౌకర్యం లేక విద్యార్థుల విద్యకు దూరమవుతున్నారని అన్నారు. పనుల జాతర సందర్భంగా ఉపాధిహామీ ద్వారా విడుదలైన నిధులను తక్షణం అవసరం ఉన్న ప్రధాన ప్రజా సమస్యలకు కేటా యించి పనులు పూర్తి చేయాలని, మండల వ్యాప్తంగా ఉన్న ప్రధాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యు డు బల్గూరి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, గన్నేబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోమలు, నాగటి ఉపేందర్,వేముల సైదులు,ఎండీ రషీద్,బోడిగే రజిత, తొలుపునూరి శ్రీనివాస్,అవనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.